# గ్రమేరియన్

లక్షావధానికి అయిదోయేట పుట్టు వెంట్రుకలుతీయించి పండగజేసి, అక్షరాభ్యాసం జరిపించారు తండ్రీతాతా యెనిమిదోయేట వడుగుచేసి గాయత్రీవుపదేశం పొలదేట్టుచూశారు. తాతపేరు లక్షివధాని అపేరేమనమడికి పెట్టారు నామకరణం నాడు. తర్వాత తాత షష్ట్యబ్ధి పూర్తి అయిందని స్వర్గారోహణం చేశాడు. లక్షావధాని ప్రాథమిక విద్యగరపే పాఠశాలవదిలి, ఉన్నతపాఠశాలలోకి వెళ్లాడు దానినీ వదలబోతున్నాడు, లక్షావధానిలోని విశేషమేమిటంటే మెదటినుంచీ గ్రామరులో ఫస్టుమార్కు తెచ్చుకోటం చిన్నప్పుడే తాతగారు యింటివద్ద సంస్కృతం తెలుగూ నేర్పుతూ, లక్ష్మీవధానికి వ్యాకరణం బుర్రకెంటటం గమనించాడు. తప్పులులేకండా, శబ్దమంజరీ, సంధులూ, సమాసాలూ అలంకారాలూ, తెలుగువ్యాకరణం యిట్టేగుర్తు రావటం గుర్తించాడు, ముద్దు చేస్తూవ్యాకరణ వేత్త అవ్వాడు.

హైస్కూల్లోనూ, ఆంగ్లంలోనూ, తెలుగులోనూ, గ్రామరు పేపర్లో ఫస్టుమార్కు వచ్చేది చిన్నయ సూరి సూత్రాలూ, రెన్ అండ్ మార్టిన్ సూత్రాలూ, టెన్స్, ప్లూరల్‌నంబర్, సిమిలీ మెటఫర్ అన్నీ కంఠోపాఠం పాఠం తెలుగుక్లాసు జరుగుతుండగా ఉపాధ్యాయుడు, చిట్టడవి విడదీసి సూత్రంచెప్పమంటే నిలబడిన విద్యార్థి నోరువిప్పలేదు,

వెంటనే ఉపాధ్యాయుడు మొదటివరసలో వున్నలక్షావధాని పంకచూసేవాడు లక్షావధానిలేచి చేతులు కట్టుకునిలబడి, చిరు అడవి చిట్టడవి కురుచిరుకడునిడు నడుశబ్దంబు రలడ

కచ్చ పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు అనే సూత్రం తడుముకోకుండా చెప్పాడు.

సమాసాలు అలంకారాలూ గూడా అలాగే యెవరు చెప్ప లేకపోయినా, ఉపాధ్యాయుడు తనవంకచూడగానే, లేచి నిలబడి చేతులుకట్టుకుని చెప్పేవాడు గజ కచ్ఛపములు జలబిలములు జొచ్చెను. క్రమాలంకారం చక్రధారి అంటేహరి, త్రినేత్రుడు అంటే శివుడు బహువ్రీహి సమాసం సుగుణోపేత గుణసంధి ఏవోలుగుణసంధి. ఐఔలువృద్ధిసంధి, తత్పురుష సమాసాలలో రకాలు తృతీయాతత్పురుష నజ్‌తత్పురుష అలా తేలిగ్గా చేప్పేసేవాడు,

ఉపాధ్యాయులు విద్యార్థులు కూడ బలుక్కుని, లక్ష్వధానికి గ్రామెరియన్ అనే బిరుదుయిచ్చారు. అంగ్లీషులోనే యెందుకిచ్చారంటే. ఇంగ్లీష్‌సెకండ్ పేపర్లో, పంక్చుయేషన్, ఫిలప్‌దిబ్లాంక్, యేకవచనం బహువచనం, జండర్, టెన్స్, సిమిలీ మెటఫర్ హైపర్‌బోల్ చెప్పటంలో వ్రాయుటంలో యెకడా తప్పులు దొర్లేవిగాదు. పూర్తి మార్కులు పడేవి.

హైస్కూల్లోస్థిరపడిన పేరే వ్యక్తిలోకివచ్చి. అసలు పేరూ యింటిపేరూ మరుగున పడిసై వాడా గ్రమేరియన్, అని గుర్తుచేసుకునేవారు.

ఉభయభాషా ప్రవీణ అవే డిగ్రీలాగానే హైస్కూల్లో తెలుగు సంస్కృతం ఉపాధ్యాయుడుగా వుద్యోగం లభించింది గ్రామెరియన్‌కి అప్పటికింకా, అప్పటికింకా సైన్సెస్ కంప్యూటర్ కోర్సు, మెడిసిన్ యింజనీరింగ్ వంటివి చదువు

కోవాలనేవారేయెక్కువ లాంగ్వేజస్ తీసుకుడి డిగ్రీ తెచ్చు కుందామనే వారు అరుదు,

విడిగాసంస్కృతం డిగ్రీవున్న ఉపాధ్యాయుడు లభించ లేదా హైస్కూలుకి.

గ్రమేరియన్, వ్యాకరణంలోనేగాక, శిక్షా అనే శాస్త్రం లోనూ, మార్కులువేసి కూడే శాస్త్రంలోనూ గూడా దిట్ట అయి వాడు సరీగ్గా జవాబుకు తగ్గమార్కులేవేస్తాడు. నాలుగోవంతు, సగం, ముప్పాతికా. పరకా, పదహారోవంతు, ఒకటీ అరా వేసి భద్రంగా కూడి శాతం కట్టేవాడు క్లాసులోనూ, నవ్వినా కాలాడిం చినా, నోట్లోవేలు వేసుకుని చీకుతున్నా, పాఠం జరుగు తుండగా పక్కవాడితో తగినశిక్షలువేసేవాడు దాని పేరు క్రమ శిక్షణ.

అటువంటి గ్రమేరియన్‌కి మంచి వయస్సువచ్చి పెళ్లి సంబంధాలు రా సాగా యి పిల్లను చూసిపొమ్మనీ నచ్చితే తక్కిన విస్తిరపరుస్తామనీ అహ్వానాలు వచ్చాయి కాని ఒక్కటి స్తిరపడటంలేదు.

యేందుకో తెలుసుకుందాము,

పెళ్లిచూపులకి తనవారితో వెళ్లాడు గ్రమేరియన్ పెద్ద ముత్తైదువ పిల్లనుతెచ్చి చావమీద కూచోబెట్టింది. పిల్లకళ్లెత్తి చూసి దించేసుకున్నది తతంగమై పోయి పెళ్లివారు వెళ్ళి పోయాక తల్లీదండ్రి అడిగారు.

పెళ్లికొడుకు నచ్చాడా తల్లీ! లక్షణమైన సంబధం?

వందామ్మిదోయేట బియస్సీ పాసై ఫట్క్లాస్ తెచ్చు కున్నా విశాల తల అడ్డంగా తిప్పింది,

యెందుకు నచ్చలేదమ్మా! కారణ చెప్పాలిగా క్రికెట్ ఆటగాడల్లేవుంటాడు తెలుపు సాంప్రదాయం గలవారు కట్నం తక్కువ ఉద్యోగం పర్మనెంట్యింది. యిల్లూ పొలమూ వున్నా యి తోడబుట్టినవాళ్ళకి పెళ్లిళ్ళయిపోయాయి. అని విశదీకరిం చాడు తండ్రి.

నీకు తెలియదేమో నాన్నా పెళ్లికొడుకు పేరు గ్రిమేరియన్ నేనా గ్రమేరియన్ని చేసుకోను. ఇంటర్ పాసైన సుందరికి యీ వేడుక చేశారు దానికి పదహరేళ్లే పెళ్లి నిశ్చయం చేయబో తున్నారని విని గ్రమేరియన్ దానికి వార్నింగ్యిచ్చాడు, సుందరినాతో చెపుతూ నవ్వూ యేడుపూ కలిపింది అన్నదివిశాల

యేమని చెప్పింది అనడిగింది తల్లి.

ఈవివాహము జరిగేట్టున్నది. నీవు నాయింటికి వచ్చెద వేమో. నీవు వ్యభిచరించుతున్నావని ఋజువైననాడు స్త్రీహత్య పాతకమునకు వెరువక, నీశిరచ్ఛేదము చేసెదము జమదగ్ని అట్లేచేసెను మేము ఆవంశీయులము వివాహము ఆపేయదల చితే యిప్పుడే తప్పదపదుము అన్నాడట.

తల్లినోటిమీద చెయ్యేసుకున్నది,

అంతే కాదునాన్నా. కౌసల్యను చూడటానికి వెళ్లాడీ గ్రిమేరియన్ నిశ్చతార్థం చేయబోతున్నారు. దానితో నూయీ గ్రిమేరియన్ సరసంపు పలుకులు పలికాడు.

యేమిటా సరసంపుపలుకులు? తండ్రి నవ్వుదాచి అడిగాడు.

నీవుచౌర్యము చేయుచూ పట్టుబడితివా నిన్ను మనవూరి మంచి తీర్థమున్న తటాకములో ముంచి శిరముపైకి రాకుండా అదిమిపుంచి, అక్కడేవదలివేసివచ్చెదను. నీవుమంచితీర్థము నకై తటాకమునకు వెళ్ళికాలుజారిపడి మునిగితివని, నాగర కులను కొందరు అన్నాదటనాన్నా ఈ గ్రగమేరియేస్ నన్ను చంపటమెందుకూ, వీడిని చేసుకుని వీడి చేతులో చచ్చేకన్న నేనే మనవూరి చెరువులోబడి చనిపోతా అని మోహన చేతు లుంచుకున్నది.

తండ్రి మూతిబిగించాడు తెప్పరిల్లి వోదార్చాడు.

ఒద్దులేతల్లీ! అఘాయిత్యపు మాటలెందుకూ! శుభమా అని నీకు యెమ్మెస్సీలో సీటు వచ్చిందని యివాళే నామిత్రుడు రామ్మూర్తి చేప్పాడు నీకు నచ్చినవాడికే యిచ్చి నీఒప్పుదల మీదే చేస్తాను కూతురు పెళ్లిచేసుకోవాలినేను. అని వీపుమీద రాచాడు.

అ విధంగా గ్రగమేరియస్ వివాహం కుంటుబడింది.

కొడుకు గ్రమేరియస్ మీదవచ్చే కంప్లైయింట్స్ తండ్రి వింటూనే వున్నాడు యేమిచేయాలా అని ఆలోచిస్తున్నాడు,

తల్లీకొడుకూ కూతుర్ని పురిటికి తేవటానికి వెళ్ళి నాల్రోజు లుండి తెచ్చారుకూతుర్ని.

అబావ ఒక ఉంఠనాన్నా! రోగ్ మరొకస్త్రీని అక్కస్థానంలో వుంచి. మరిఅక్కను తీసికెళ్ళమన్నాడు ఖర్చులు గూడా ఇచ్చుకోడట. మేము డబ్బుమూట గట్టుకు వెళ్ళాంగనక సరి పోయింది లేకపోతే అక్కను అక్కడేవాని ఖర్మానికి వదిలి రావాల్సివచ్చేది వంటా చేసుకోలేడుట ఆయిద్దరు పిల్లన్నీ సము దాయించలేడుట మీరేవచ్చి తీసికెళ్తామంటున్నారుగనక మిచే ఖర్చులు నేనేవంపుతానంటే నావీ ఖర్చులు మీరునేనుచెప్పింది చేయకపోతే నేనే మరోమనిషిని చూసుకుంటాను మనిషి అందుబాటులో వున్నది అని ఓ కుంటి ఆమెను యేనుగులాగా వున్నదాన్ని దొడ్లో నీరు తోడుతున్న దాన్ని తర్జనితో చూపెను నాకేమీగౌరవమర్యాదలు లభించలేదు యేరా! ఓరే! అని సం బోధించుచూ అసభ్యముగా ప్రవర్తించాడు ఇకముందు నీ కుమార్తె సంగతులు నీవేచూచుకొనవలెను. అన్నాడు గ్రమేరియన్.

మీబావ సంస్కారమున్న మనిషేరా గ్రిమేరియన్! నా చిన్నతనంలోనే నాజననీ జనకులు పోతే పెద్దప్పబావా దగ్గ రున్నా ఆబావ, నేబడిమంచివాగానే, యింత సే పెక్కడున్నా, సిగరెట్టు పీల్చటం నేర్చావా, ముండలూ, పేకాటా, కారాకిల్లీ తాగుడూ జూదంగూడా నేర్చావా? అంటూ యీతచెత్తం పట్టుకు వెంటబడేవాడు ఆదెబ్బలకి తాళలేక యేడుస్తుంటే మా అక్క వచ్చి అడ్డుబడి ఆదెబ్బలన్నీతిని నన్ను కాపాడేది, నీ బావ అలాటివాడు కాదు సంతోషించు అన్నాడు తండ్రి.

ఇలా దినదిన గండంగా కాలంగడుస్తుంగా ఈ పెనలాంటి వుపద్రివంరానేవచ్చింది,

అన్నాడు తండ్రివరండాలో వాలుకుర్చీలో వానివుండి ముకుందమాలా చదువుతున్నాడు.

ఇంటిముందు కారాగింది అందునుండి డిస్ట్రిక్టుమున్సిఫ్, అడిషనల్ జడ్జ దిగివచ్చారు,

చప్పుడు వినితండ్రి లేచి మర్యాదచేసి కుర్చీలు చూపించి కూచోమన్నాడు. తానూ కూచున్నాడు.

మున్సిఫ్ కిశోర్ బాబు చెప్పాడు.

మీ గ్రిమేరియన్ విద్యార్థులమీద చెయ్యిచేసుకుంటున్నాడు, ఒకబ్బాయిని కొడితే పడిపోయినాడు, స్మృతితప్పింది ఆయువుపట్టున తాకిందేమో, హాస్పిటల్లోచేర్చారు అబ్బికి తెలివి రాకపోతే యేమి చేయాలో మీరే చెప్పాలి. మేము మొదట సస్పెండ్ చేయించాలనుకున్నాము కాని పిల్లవాడి పరిస్థితి విషమిస్తున్న డిస్మిస్ చేయించగలము జడ్జి రామనాథంగారు శిక్షాస్మృతి ననుసరించి గ్రమేరీయన్ని కాపిటల్పనిష్మెంటుకి గురి చేస్తే తక్కినవిద్యార్థులకు మేలు చేసినవారమౌతాము అంటున్నారు. అదుగో పోలీస్‌జీప్ గూడా వచ్చింది, యస్సై వారంటుతో సహా వచ్చి వుండాలి మీవద్దను గుర్తువచ్చి వస్తాయిస్తున్నాడు అన్నాడు,

హాలులో వున్న గ్రమేరియన్ యిదంతా చూశాడు విన్నాడు వరండాలోకొచ్చి యెదురుగానిలబట్టాడు. ధోవతీ మాత్రమున్నది విభూతి బొట్టు జంధ్యం.

నా తండ్రిగారిని సంప్రదించవచ్చితిరా, ఆయనకు మతిభ్రమించినది. హృదయకోశము బలహీనమైనది ప్లీహము పని చేయుటలేదు నేను నా క్లాసులో విధి నిర్వహణచేసితిని, ఆకుర్రవాడెవరి కుర్రవాడని గాదు చూచేది యేమిచేయు చున్నాడు అని చూచితిని అపభ్రంశపు మాటలు బీడీలు తాగుట క్లాసులో అల్లరీ అగమూ చేయుచుండును అదిచాలక. అది కోయెడ్యుకేషన్ స్కూల్, సోదరీమణులవలెనూ, తోడబుట్టిన వారివలెనూ చూడవలసిన ఆడబిడ్డలను జడపట్టుకు లాగినవ్వు చున్నాడు కొంగుపట్టువలెనని చూచుచున్నాడు, శృంగార సంబంధమైన భాష వాడుచున్నాడు వాని వయస్సెంత? జవ్వనము రాలేదు. అప్పుడేసంకేతమిచ్చుచున్నాడు కన్ను మలిపినవ్వు చున్నాడు ధినాశచూపుచున్నాడు ఆఆబిడ్డలేమి వెలయాంతారు? వానికి గుణ పాఠముచెప్పి సన్మార్గమునకు త్రిప్పచూచితిని అది నావిధి నిర్వహణ విధ్యార్ధి చెడునడవడి గలవాడగుచుంటే ఉపాధ్యాయుడు బాగుచేయువలెను వాడు ఖలుడు దండోపాయమే మంచిది. మీరు నన్ను న్యాయస్థానమున కీడ్చినాయేమీ చేయలేరు. నేను వానికి తరగతి ఉపాధ్యాయుడిని తరగతిలోనే శిక్షించితిని బయటకీడ్చి శిక్షించలేదు అనికళ్లు టపటపా ఆర్పాడు గ్రిమేరియన్, కుర్చీలో వాలి వున్న జడ్జి అన్నాడు.

ఇప్పుడదిగాదు చర్చనీయాంశం గ్రిమేరియన్ నీవు వలంటరీగా రాజీనామా చేసెదవా మేమే డిస్మిస్ చేయించాలా తేలు

నేనేల రాజీనామా చేయవలెను నాఉద్యోగము ఖాయమైనది ఇంకా సర్వీసున్నది తెలుగు సంస్కృతం, రెండు

అంశాలూ నేర్పగలవాడు లేడు ఇంతవరకు యెవరూ అప్లై చేయలేదు మీరెవరు నన్ను తీసివేసేందుకు? అని తీవ్రంగా చూస్తూ అంటున్నాడు,

జీప్‌నించి యస్సైన్, యిద్దరు కానిస్టేబిల్స్, యిద్దరు లాయర్లు దిగివచ్చారు అందరికీయూనిఫామ్ పిస్టల్స్ మెట్లెక్కి వచ్చారు.

దీనిమీద సంతకం చేయాలి గ్రమేరియన్ మితండ్రి గారు పెద్దవారనీ మీవర్గము అగ్రవర్ణమనీ పస్తాయించాము. అని సన్న చేశాడు జేబులోంచి వారంటి పైకితీశాడు,

ఇద్దరు పోలీసులు గ్రమేరియన్ జబ్బలు పట్టుకుని కుర్చీలో కూచో బెట్టారు రెండు కణతలకి పిస్టల్స్ ఆనించారు. యస్సైన్ రాజీనామా పత్రం అట్టమీదుంచి, పెన్ మూత తీసి చేతి కిచ్చాడు గ్రమేరియన్‌కి,

తల్లిలోపల నిలబడియిదంతా చూస్తూనే వున్నది. కొడుకు దగ్గరకొచ్చి మీదకి వంగి అన్నది.

సంతకం చేయి నాయనా! లక్షా! నేను నీకోసం జైలుకి భోజనంతేలేను కాళ్లు పెట్టింది తింటే నీకు కులంపోతుంది వృద్ధు నైనాను నిను విడిపించినా లక్షావదులుతుండి. న్యాయవాదులకి లాభిస్తుంది, మనమేలబ్ధి పొందుదాము అంటూ సంతకం చేయించింది.

మంచి పని చేశారమ్మా: అందరికీ శ్రీమతప్పింది. మా అందరిలోకి మీరే తెలివిగలవారు, అని దణ్ణంపెడుతూ లేవాడు జడ్జీ కుమారస్వామి.

అంతా వెళ్లిపోయారు,

మరోవారం ముగియకముందే తండ్రికి గుండెపోటు వచ్చిదిలికేగాడు తండ్రి మృతివార్త పోస్ట్‌కార్ట్సమీద స్వయం గావ్రాసి, అడ్రసులు వ్రాసి పెద్దకర్మ తేదీలు గూడా ప్రాశాడు గ్రమేరియన్ తండ్రిమృతికి కారకులు మున్సిఫ్ జడ్జీ పోలీసులు యస్సై అని తట్టింది వారికి స్పెషల్‌గా టైప్‌చేయించి సంతకం చేసి ఉత్తరాలు పోస్టుచేశాడు గ్రమేరియన్.

మాతండ్రిగారిమృతికి మీరేకారకులు, ఆయన ఎదుట నన్ను అగౌరవపరిచారు ఆయనతట్టుకోలేకపోయాడు మీవంశాం బతికాడు జీవించి యేయున్నాడు నాకు అనవసరముగా శిక్ష వేయింపతలచితిరి బలవంతముగా రాజీనామా బలాత్కార ముగా లాక్కున్నారు, నన్ను నిరుద్యోగిని చేసితిరి. మీకు శిక్షలు పడును.

మోక్షమూలరభట్టు అనే అయవరామాయణం చదివి అది పుక్కిటిపురాణం అన్నాడట సూర్యవంశమనేదీలేదుట అరవింద యోగి ఆమాటలు విని. వాడుట్టి గమేరియన్ హిందూ పిలాసఫీ తెలియదు. అన్నాడట,

గ్రమేరియన్ చివరి చెల్లెలు ఒంగోలులో వున్నది. ఆమె భర్త ప్రదీప్ మెడికల్ రిప్రెజెంటేటివ్. ఆరోజున ప్రదీప్ యింటికి వస్తూనే భార్యతో అన్నాడు.

మీ గ్రేవేరియన్ని దుండకులు మక్కిలు విరగదంతున్నారు యెవరిమనిషివి, గూండా రాజ్యంలో పనిచేస్తున్నావా? అని అడిగితే, నేను వ్యాకరణ ముద్ధరించుటకు పుట్టిన, ప్రాచీన ఋషిని దానిని కాపాడుట నా విధి, అన్నాడట వాళ్ల కర్థంగాలేదేమో ఋషివేషం వెస్తే ఋషి అవుతాడా అని నవ్వారుట.

భార్య సరోజిని చివ్వవలేచి యూనిఫామ్ వేసుకుని పిస్టల్ అందుకుని హోల్‌స్టర్లో దూర్చి బార్జిపట్టుకు వళుగెత్తుతూ యెక్కడ అనడిగింది,

రంగారాయుడు చెరువు దగ్గర అన్నాడు ప్రదీప్ నన్ను గూడా చితకబొడుస్తారేమోనని భయం అందుకని నేను కలగజేసుకోలేదు అని సవ్వతున్నాడు ప్రదీప్ ఇద్దరు ఆడపోలీసులు వెంటరాగా సరోజిని దూసుకుపోయింది. తల్లివూరికెత్తే గ్రేవేరియస్ అన్న అన్నంపంపి కండివచ్చడిచేసి అన్నం తినిపిస్తుంటే ఖారం అన్నాది సరేజిని ముద్దమీద నెయ్యివేసి తినిపించాడు మలేరియాజ్వరం వచ్చి తగ్గింది నోటికి అరుచి యేర్పడింది అన్నం వద్దన్నది సరోజిని గ్రేమేరియన్ అన్న, గుల్కంద్, అల్లం మురబ్బా, అక్రూట్‌పళ్లు, అల్పకారా, పచ్చి అత్తిపళ్లుదోరవి కొనుక్కొచ్చి తినిపించాడు, ఆ అన్నకోసం వరుగెత్తింది సరోజిని,

గాలిలో పిస్టల్ పేల్చి విజిల్‌వూది, బాడ్జ్‌తో దుండగుల మీది కురికింది దుండగులు యూనిఫామ్ కంటబడగానే కాలికి బుద్ధ జెప్పిపిక్కబలంచూపారు. వెనక్కుతిరిగి గూడా చూడలేదు తన అనుచరుల సాయంతో గ్రేమేరియన్ అన్నను యింటికి తెచ్చింది సరోజిని సేవజేశారు.

అది వారి స్వంతయిల్లే టుబెడ్‌రూమ్ అపార్టమెంట్ కొనుక్కున్నారు.

పిరికిసన్యాసులు, ఆడవారికి వెరిచి వెన్నిచ్చివరుగెత్తారు అని నవ్వాడు గ్రమేరియన్ కోలుకుంటున్నాడు నిలిదేమి ఉద్యోగము చేయుచుంటివి భగినీ! నేను అవాడే నీవుబలాటము చూసి ఐపియస్ పరీక్షకు అప్పియర్ కావదంటిని నీవునమ్మి ఖాతరు చేయలేదు. స్త్రీ గృహిణిగానే పతివ్రతగానే అనుకూలవతి గానే రాణించును కర్తవ్యం అనే చిత్రముచూసి యిట్టి పనికి ఒప్పుకొంటివా? ఇపుడు చాలా మంది వనితలు యిాపిచ్చిలో పడి రక్షణశాఖలోచేరుచుండిరి, అనినవ్వాడు సరోజినీ నవ్వు తూనే అన్నది. నిన్ను ఆపదలో ఆమటని రక్షించానుగానా? అట్లనెదవేమి ఆదుండగులు నిన్ను చంపివేసెడివారే నక్సల్ అనుకుని మందుపాతర తయారు చేయటానికి వచ్చావను కున్నారట.

బావమరిది ప్రదీప్ పంకచూసి అడిగాడు.

నీవేమి చేయుచుంటివి?

నేను ఔషధములమ్ముచుందును, అన్నాడు ప్రదీప్

యేమి ఔషధములు,

యూనానీ ఔషధములు,

మూతివిరిచి అయిష్టత వెళ్లడించాడు గ్రమేరియన్ యెప్పుడూ ఒరిజినల్ థింకింగ్ గొప్పది నిపే ఓషధులు సేక రించి, ఔషధములు తయారుచేసి అమ్మవలెను అపుడురాయల్టీ వుండును.

రాయల్టీయెందుకు? ఆర్డర్స్ తెప్పిస్తే లాభమే నేనే మెడికల్ హాల్ రన్ చేస్తాను త్వరలో.

ఆ ఆలోచన బాగున్నది నేనుగూడా ఔశధములు చేసి యిత్తును వాటిని గూడా అమ్మవచ్చు అన్నాడు గ్రిమేరియస్ బాగానయమై లేచితిరిగేవరకూ చెల్లెలు దగ్గరేవున్నాడు గ్రమేరియస్ దుండగులు గుడ్డలన్నీ చింపేసినవ్వుడు జీసస్ సిలువనెక్కినప్పుడున్నట్టు మొలకు మాత్రం గుడ్డవున్న వానిని యింటికి తెచ్చింది చెల్లెలు మంచి బట్టలు, లాల్చీలుకొని అన్నను అలంకరించింది కోలుకుంటున్నాడని సంతోషించింది వటడితునిలాగా కనిపించాడు అడపోలీసులకి కొత్తగాజాబ్‌లో కొచ్చిన యువకపోలీసులకి సంస్కృతం నేర్పసాగాడు కుసుమమాలా భండార్కర్ లీడర్ బుక్ ఒన్, బుక్టు, యెంట్రెన్సు పరీక్షకు చదివేవి తెచ్చాడు చిట్టిచిట్టి కథలుచదివిస్తూ వ్యాకరణం నేర్పసాగాడు పదివి కరణలు తి తః శబ్యీకరణ లుగ్యీకరణ అన్ని వర్తమానేలటు, గాయుతి గాయుతః గాయంతి వర్తమాన కాలేలటు అనినేర్పాడు అసి స్త స్థమి వః మః అలాకొండగుర్తులు చెపుతూ టెన్స్ చెప్పాడు పోలీసు అమ్మాయిలకి అబ్బాయిలకి దేవభాషనేరుస్తున్నామని సంతోషమూ వినోదమూ కలిగేవి ఆత్మనేపది, పరస్మైపది అనే ఓపోలీసునవ్వేది చాకిరీ, సేవా చేసేవారు పళ్ళుపాలూ కూరలూ తెచ్చేవారు లట్ లుట్ లోట్ లిట్ అంటూ వంటసాయం చేస్తుందో పోలీసు అమ్మాయి, మనిషిచువ్వలాగావుండి తెలుపు మెళ్ళోరుద్రాక్షతావళం విభూతి రేకలు మధ్య కుంకుమ. నల్లనిత్రాచు ఇదికావాలీ తీసుకురా అని అడగాడు ఇండోర్ గేమ్స్ ఆడతాడు. కోతులు పిచ్చిక కథ వచ్చింది, వానాకాలం చలికివణుకుతూ మిణుగురుపురుగులను

చూసి నిప్పు అనుకుని పట్టుకుని వూదుతూ వెచ్చదనంకోసం కోతులు పడేయాతన చెట్టుమిదున్న పిచ్చిక చూసింది,

కాళ్లూ చేతులూ వుండిగూడా యిల్లుకట్టుకుందా మనిపించవా నేను నాముక్కుతోనె గడ్డిపుల్లలు తెచ్చిగూడు కట్టుకున్నాను వానా కాలం వస్తుందనీ చలివేస్తుందనీ తెలియదా? అన్నాది కోతులతో,

సూచీముఖీ! రండే! నిన్నెవడడిగాడు, నోరుమూసుకుని వుండలేవూ? అని ఒక యెగురెగిరి పిచ్చుకను పట్టుకుని నేలకేసి బాది చంపాయి కోతులు,

ఆ కథ సంస్కృతంలో చదువుతూ పోలీసులు నవ్వారు.

చెల్లెలు పిల్లలకి, తెలుగువ్యాకరణం. సున్న అరసున్న రేఫ, శకటరేఫ, గణవిభజన పద్యాలపేర్లు సులభంగా కనుక్కోటం నేర్పాడు గ్రమేరియన్, యమాతా రాజభాన సలగం అని ఒప్పజెప్పించాడు గగము లగము లలమూ అని చెప్పాడు ఆసూత్రంలోమూడు అక్షరాలు తీసుకుని గణం పేరుచెప్తారు యగణం, మగణం అలా పద్యాలపేర్లు, సభ రనమయువ, మస జస తతగ అనే ఒప్పజెప్పి గుర్తించటం సులభపద్ధతులు నేర్పాడు

యేదో అన్నతోడున్నాడు గురుకులం నడుస్తూ సందడిగా వున్నది యిల్లు, పిల్లలు మాయయ్యతో ఆడుకుంటున్నారని సరోజిని సరిపెట్టుకున్నది పాదీప్ కాంప్ వెళ్తూ వుంటాడు, కనక గ్రమేరియస్ తోడుంటాడనుకున్నాడు,

ఓశుభముహూర్తాన గురుకులంలో గురువు లేడు శిష్యులు వల్చబడి రానుగూడా రావటంలేదు.

ప్రదీప్ కాంప్ వెళ్ళి మందుల కార్టర్లు వచ్చేట్టు చూసి, శాంపిల్సు యిచ్చి యింటికి వచ్చి చూస్తే గురుకులం బోసిగా వున్నది నిశ్శబ్దగాంవున్నది.

మరునాడు అల్పాహారం చేస్తూ అడిగాడు,

మీ గ్రగమేరియ నేడీ?

గారెతింటూ టీసిప్ చేస్తున్న సరోజిని శిష్యులంతా శుంఠలుట భయమూ భక్తి శ్రద్ధాలేవుట విరగబడినవ్వుతూ పాఠం సాగనియరుట నిర్గమించాడు. అన్నది,

వ్రియాణానికి డబ్బో? నీవిచ్చితివా? అని హాస్యాలాడుతూ నవ్వాడు ప్రదీప్,

లేదు మనం బిజీగావుండి గమనించలేదు మీపేరూ నా పేరూ చెప్పి వూరినిండా చేబదుళ్ళులాగాడు గ్రిమేరియన్ సామూలిస్‌తో చేసిన వంటతనకు పడలేదుట పోలీసమ్మాయిలకి వంటి రాదుట గోఘృతంతోనే వంటచేయాలిట విభిన్న వర్ణాలవారు కిచెన్‌లో దూరుతున్నారుట ఇట్లుగాదు జీవించేది నీవు అర్ష సాంప్రదాయాన్ని మంటగలుపుచుంటివి మనము నిత్యాగ్ని హోత్రులము నీవేస్నానముచేసి వంట చేయవలెను ఇతరులు లోనికి రాగూడదు అని సలహాయిచ్చాడు. అని టీకప్పు బల్లమీదుంచింది ప్రదీప్ తన ఫలహరం పూర్తి చేసి లేచాడు కర్చీఫ్‌తో మూతి అద్దుకుంటూ అన్నాడు?

నువ్వు వద్రీకావోకు డియర్ అప్పుయెలాయిచ్చారో యెవరి మాటలు నమ్మియిచ్చారో, యెందుకుతీర్చాలో, అలా

అలా యెన్న నినమ్మి తీర్చగలం? అని డ్రెస్ చేసుకోటానికి వెళ్లాడు.

పిల్లలూ చెప్పారు వింతలు చెస్ ఆడటం నేర్చి రెండు బంట్లతో ఆటకట్టిస్తాడు సాయంకాలానికి ఒకగేమ్ అవుతుంది. చదువుతిండీ లేవని మేము ఆదము అవ్వాము డాడీ పటిల్ అంతే బాది వదులుతాడు మేమురాము అన్నాము.

మంచిదే యీగ్రగమేరియన్ని పంపి వేయుట మెలాగా అని ఆలోచిస్తున్నా తానే వెళ్లాడు అని పిల్లల్ని ముద్దుచేశాడు,

గ్రెమేరియన్ చేతిలో డబ్బు అయిపోయిందని నిరాశ పడక పాదయాత్రచేశాడు కాని తనవారి అచూకి తెలియలేదు తెలిసిన వాళ్ళగానపడగానే యింక్వయిరీ జరిపాడు పాద యాత్రచేసి, మంచితిండిలేక చివరికి మళ్లా జీసస్ శిలువ నెక్కినప్పుడెట్లావున్నాడో అట్లావున్నాడు ఒకబార్బర్‌కి కాలి బెణుకు వాపూ నయం చేశాడు. ఆబార్బల్ సంతోషించి అరటి వళ్ల అత్తం యిచ్చాడు చక్కగా నున్నగా షేవుచేసి పంపాడు వాడుతెలిసిన వాడే చూసి శాన్నాళ్లైంది వాడివల్ల తనతల్లి యెక్కడున్నదీ తె లి సిం ది. ధైర్యంగా నడిచి వెళ్ళాడు గ్రగమేరియన్.

కాలింగ్ బెల్ వినబడి తల్లివచ్చి తలుపు తీసింది. యెదురుగా గ్రగమేరియన్ లోపలికి వెళ్లిపోయింది.

బిడియం లేకుండా లోపలికి నడిచాడు,

చేతులో విసనకర్ర తెల్ల ధోతి వంటలక్కగా కనిపించింది తల్లి,

అయితే నీవు వీరి యింట వంటలక్కగా కుదురుకొంటివా? అదిగౌరవహాని. అన్నాడు నిలబడి,

అక్కడే మంచం మీద పడుకుని వున్న గౌరమ్మ జడ్జీగారి భార్య, జ్వరంతో బాధపడుతూలేవ లేకండావున్నాది ఆమె జవాబిచ్చింది.

వంటలక్కగాదు గ్రిమేరియన్ నేనేపిలుచు కొచ్చి సహాయంగా వుండమని అడిగాను. జీతనాతాలూ, ఒప్పందాలూ లేవు ఒంటరి దైంది మీఅమ్మ ఇల్లు వేలంపడింది. డబ్బులేదు కూతుళ్ళ యింటికి పోను అని వుపవాసాలుచేస్తుంటే చూడలేక తెచ్చుకున్నాను, పాతసామాను అమ్మేస్తూ బట్టలు కొనుక్కున్నది

స్నానం చేయించి, కొల్లాయికొత్త దిచ్చి కడుపునిండా రుచి అయిన భోజనం పెట్టింది తల్లి. సాయంకాలం జడ్జీగారు వాలుకుర్చీలో వాలి పేపర్ చదువుతున్నాడు. యెదురుగా కుర్చీలో గ్రమేరియన్ కూచునివున్నాడు కళ్లార్పుతూ అన్నాడు

నేను నాతల్లిని వెంటనీడుకొని తీసికెళ్ళ నిశ్చయించితిని మీయింట ఆమెకు గౌరతపోతున్నది, మీకందరకు నాతల్లి యేల వండిబెట్టవలె, మేము మీతో సమానస్థులమే ఒకేశాఖ.

యెట్లా అవుతా గ్రమేరియన్! నేను అపరకర్మలకని అస్తంతా మంగళం పాడ లేదు. కాశీలో పిండప్రదానానికి తిలలూ నీళ్లూ వదలటానికీ, ప్రయాగ తీర్థంలో, అస్థులూ బూడిదా కలవటానికీ, బంగారమంటి మాగాని భూమి మంచి ధర వలికేది. యెవరినీ సంప్రదించకుండా చౌకగా అమ్మేయు

లేదే. చదువు చెప్తాననే మిషతో అమ్మాయిల్ని బోల్తాకొట్టించి మానభంగం చేయబోతూ పట్టుబడలేదు. అప్పులుచేసి కనపడ కుండాపోలేదు. నువ్వుహత్య చేయటాని కూడా జంకలేదు నీ మీద ఫోర్జరీ నేరమున్నది నీవివాళేబయులు దేరకపోతే అవన్నీ పైకివస్తాయి మీఅమ్మను చూసి అణిచిపుంచా. అన్నాడు జడ్జి పేవరు మొహాని కడ్డం తీయలేదు.

అవన్నీ అభూతకల్పనలు అయితే మీరు మాఅమ్మను వంటలక్కగానేగాక, భార్యగ గూడా యెంగేజ్ చేశారాన్న మాట అని టప టపా కళ్ళార్పాడు. జడ్జిగారు లేచి పేవరు అపత లుంచి, లోపలికెళ్ళి నోట్లు తెచ్చి అందించాడు గ్రమేరియస్ అందుకున్నాడు.

ఇపుడేబయులుదేరు గ్రమేరియస్ యెందుకైనా మంచిది మీఅమ్మను తీసి కెళ్ళలేవు.

మరల వచ్చెదను అని లేచాడు గ్రమేరియస్.

మాఅమ్మ వృద్ధు అయింది నేడోరేపోకాలము చేయును నేనే వచి అపరకర్మలు చేయవలెను మీకు హక్కులేదు. మీకు తల్లి జీవించివున్నది ఆమెకుకర్మలు చేయునిదీ యెవరికీ చేయ రాదు. అది అశాస్త్రీయము,

చూద్దాం చూద్దాం నువ్వు బయులు దేరు గ్రమేరియస్, పోలీసులూ, గూండాలూ, మీది కురకటానికి పొంచివున్నారు. జాగర్త చెల్లిపురుడు పోయాలనీ తల్లి కర్మలు చేయాలనీ నమ్మించలేవు,

గ్రిమేరియస్ వెళ్ళిపోయాక జడ్జీగారికి రెండు ఉత్తరా లోచ్చాయి. నేను మీమేనల్లుని కొడుకు వద్దవున్నాను వాని కొక

పెంకిపెళ్లాముగలదు మీ మేనల్లుని కొడుకు వ్యాపారము చేయవలెనని చూచుచున్నాడు, మీరు ఆరువేలు డ్రాప్టు పంపితే నేను వానికే వ్యాపారము పెట్టించి అభివృద్ధిలోకి తెచ్చెదను వాడు మీ అప్పు తీర్చి వేయగలడు. వాడు ప్రాధేయపూర్వకముగా నన్నడుగా, నేను తప్పక అప్పుయిప్పింతునని భరోసా యిచ్చితిని తరవాత చదవకుండానే, రెండో ఉత్తరం అసలు విప్పకుండానే జడ్జీగారు ఉత్తరాలు ముక్కలు చేసి, చెత్త బుట్టలో పడేశారు,

ఇపుడు గ్రమేరియన్, ఓపిక వున్నప్పుడు జుకూలీరో వెళ్ళి డబ్బు తెచుకుని, దానిలో మిగిలిన దానితో కరపత్రాలు అచ్చుత్తించి పంచిపెడతాడు. నేనొక శాపగ్రస్తుడను యేది చేయబోయినా కలిసిరాలేదు. ఒక్కరెక్కమీద సంపాదించి చిన్నవారిని పెంచితే కృతఘ్నులైరి యెవరూ ఆదరించరు.

నేనిప్పుడొకకొంత వృద్ధుడనైతిని పనీ చేయలేని చూపూ మందగిస్తున్నది నేను ప్రాచీనఋషి వంటివాడను ప్రపంచము మిథ్య అని తెలియును కాయకష్టమే గౌరవమనీ, కందమూలాదులే ఆహారముగా గొనుచున్నాను అందు నిమిత్తమై అర్జన అవసరము నాకేమికావలెను మానముకాపాడు కొనుటకు జానెడు గుడ్డ క్షున్నివారణకు పిడికెడన్నము చాలు పనివారు లభ్యము కాని దినమున నన్ను పిలిపించనచ్చును ముద్రణాయంత్రము నడుపుట తెలుసు విద్యాబోధ చేయగలనూ ముఖ్యముగా అపర కర్మలు తప్పులేకుండా శాస్త్రీయముగా చేయించగలను తద్దినములు మాసికములు, దినవారములు చేయుంచుట నాహబీ గ్రమేరియన్,